పత్రికాప్రకటన కాకినాడ డిశంబరు 02, 2019.

స్పందన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కారం చేయాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించిన స్పందన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కలక్టరు డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలక్టర్ జి.లక్ష్మీశ, జెసి-2జి.రాజకుమారి, జెడ్.పి సిఇఓ ఎమ్.జ్యోతి, బిసి కార్పొరేషన్ ఇడి ఎస్.వి.ఎస్ సుబ్బలక్ష్మిలు 740 మంది అర్జీదారుల నుండి వినతులు స్వీకరించి, వాటిని సంబంధిత శాఖ అధికారులకు పరిష్కారం నిమిత్తం అందజేసారు. ఈ సందర్భంగా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి స్పందనను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారని, అర్జీదారులకు గడువు లోపు సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ స్పందనలో రెవెన్యూ 500, సివిల్ సప్లయి-12, హౌసింగ్-3, ప్రజాసాధికార సర్వే-120, ఆధార్- 27, రూరల్ పింఛన్లు-28, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్-50 అర్జీలు ప్రజల నుండి వచ్చాయి. ఇళ్లు, ఇళ్లస్థలాలు కావాలని పింఛన్లు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని, కుటుంబ, భూమి తగాదాలు పరిష్కరించాలని, ఉద్యోగ, ఉపాధి కల్పించాలని అర్జీలు రాగా వాటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత శాఖలకు కలక్టర్, జాయింట్ కలక్టర్లకు అందజేసారు.

కె.గంగవరం మండలం దంగేరు గ్రామానికి చెందిన పిల్లి.సత్యనారాయణ కె.గంగవరం, కాజులూరులలో ఇసుక నిల్వలు ఉన్నాయని వాటిని గృహ నిర్మాణాలకు తదితర అవసరాలకు వినియోగించాలని కోరుతూ కలక్టరుకు అర్జీని సమర్పించగా గనుల శాఖ సహాయ సంచాలకులను పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని కలక్టరు ఆదేశించారు. పిఠాపురానికి చెందిని ఎస్.కె.భాషా పిఠాపురం ఆర్‌టిసి కాంప్లెక్స్ వెనుకాల కాపురముంటున్న నాలుగు కుటుంబాల వారు వాడకపు మురుగు నీరు రోడ్డు మీద విడిచి పెడుతున్నారని తద్వారా అంటురోగాలు, దోమలు ప్రబలుతున్నాయని కలక్టరుకు ఫిర్యాదు చేయగా పిఠాపురం మున్సిపల్ కమీషనర్ పరిశీలించి తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జాతీయ వికలాంగ్ మహాసంఘటనే జాతీయ అధ్యక్షులు నండూరి రమేష్ వికలాంగులకు సదరం సర్టిఫికెట్ 6నెలలకు ఇచ్చిన దానిపై డిఆర్‌డిఎ పింఛన్ ఇచ్చేవారని ప్రస్తుతం తాత్కలిక సదరం సర్టిఫికెట్‌కు పెన్షన్ రాదని డిఆర్‌డిఏ వారు తెలుపుతున్నారని న్యాయం చేయాలని కోరుతూ కలక్టరుకు అర్జీని అందజేయగా పరిశీలించి పరిష్కరించాలని డిఆర్‌డిఎ పిడిని కలక్టరు ఆదేశించారు. కాకినాడ రూరల్ మండలం గైగోలుపాడు గ్రామానికి చెందిన ఎ.ఐశ్వర్య 3సం.రాల నుండి వేరే ప్రాంతాల్లో ఉండటం వలన ఆమె రేషన్ కార్డు రద్దు చేసారని దానిని పునరుద్ధరించాలని కోరుతూ కలక్టరుకు అర్జీని అందజేయగా జిల్లా పౌరసఫరాల శాఖాధికారిని విచారణ జరిపి పరిష్కరించాలని కలక్టరు ఆదేశించారు. తాళ్లరేవు మండలం చొల్లంగి గ్రామా నివాసి విరేశ్వరపు పార్వతి భర్త విఆర్ ఓగా పనిచేస్తూ 2018 వ సం.లో మరణించగా ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఏ విధమైన ఆర్థిక సహాయం అందలేదని కుటుంబ పోషణ భారంగా ఉందని తెలియజేస్తూ కలక్టరుకు అర్జీని అందజేయగా తాళ్లరేవు తాహసిల్ధారును పరిశీలించి పరిష్కరించాలని కలక్టరు ఆదేశించారు. పిఠాపురం మండలంలో పశు సంవర్థక శాఖలో పనిచేస్తున్న వెలుగు సిబ్బందికి ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వలేదని, ఆ విషయంలో అధికారులకు తెలియజేసినా పట్టించుకోలేదని జాయింట్ కలక్టరుకు అర్జీని అందజేయగా పిడి డిఆర్‌డిఎ ను పరిష్కరించవల్సినదిగా జెసి ఆదేశించారు. అదే విధంగా ఏలేశ్వరానికి చెందిన ఆర్.అమృత కొత్తపల్లి ఆదర్శ ఫార్మశి కాలేజీలో చదువుతూ అనారోగ్య కారణాల వలన చదువు మధ్యలో ఆగిపోయిందని, ఆమె సర్టిఫికెట్లను కాలేజీ యాజమాన్యం ఇవ్వటం లేదని తెలుపుతూ జెసికి ఫిర్యాదు చేయగా విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని విద్యాశాఖాధికారికి జెసి ఆదేశించారు.

అలరించిన బుర్రకథ బృందం :- రామచంద్రపురానికి చెందిన ప్రేమానందం అండ్ పార్టీ బుర్రకథ బృందం వారు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రదర్శించిన బుర్రకథ ఆహుతులను ఎంతగానో ఆకట్టుమంది రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలైన ఆరోగ్యశ్రీ, పింఛన్, రేషన్ కార్డు, నవశకం అమలు, అదే విధంగా దోమలు ప్రభలుకుండ తీసుకోవల్సిన జాగ్రత్త, అంటు రోగాలు, కాలానుగుణమైన వ్యాధులు ప్రబలకుండ తీసుకోవల్సిన జాగ్రత్తలపై వారు వివరించారు. ఎమ్.ప్రేమానందం, బి.ఈశ్వరుడు, రామ్మూర్తి, తదితరులు బుర్రకథ ప్రదర్శించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచారశాఖచే జారీ)